صُحُفِ إِبْرٰهِيمَ وَمُوسٰى ﴿١٩﴾

19. ఇబ్రాహీమ్ మరియు మూసాలపై (అవతరింపజేయబడిన) గ్రంథాలలో.

## 88. సూరహ్ అల్-'గాషియహ్

سُورَةُ الغَاشِيَةِ

అల్-'గాషియహ్: The Overwhelming, క్రమ్ముకొనేది, హఠాత్తుగా ఆసన్నమయ్యేది, పునరుత్థానదినం, దాని విపత్తు సర్వసృష్టిని క్రమ్ముకొంటుంది. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది ఆరంభ మక్కా కాలపు సూరహ్. దైవప్రవక్త ('స'అస) జుము'అహ్ నమాజులలో సూరహ్ అల్-జుము'అహ్ (62) తరువాత దీనిని (88) పఠించేవారు (ముప'త్తఅ' ఇమామ్ మాలిక్). ఇందులో **26** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

هَلْ أَتٰىكَ حَدِيثُ الْغَاشِيَةِ ﴿١﴾

**1**. హఠాత్తుగా ఆసన్నమయ్యే ఆ విపత్తు (పునరుత్థానదినపు) సమాచారం నీకు అందిందా?

وُجُوهٌ يَوْمَئِذٍ خَاشِعَةٌ ﴿٢﴾

**2**. కొన్ని ముఖాలు ఆ రోజు వాలి (క్రుంగి) పోయి ఉంటాయి.

عَامِلَةٌ نَّاصِبَةٌ ﴿٣﴾

**3**. (ప్రపంచంలోని వృథా) శ్రమకు, (పరలోకంలో జరిగే) అవమానానికి,[1]

تَصْلٰى نَارًا حَامِيَةً ﴿٤﴾

**4**. వారు దహించే అగ్నిలో పడి కాలుతారు.

تُسْقٰى مِنْ عَيْنٍ اٰنِيَةٍ ﴿٥﴾

**5**. వారికి సలసల కాగే చెలమ నీరు త్రాగటానికి ఇవ్వబడుతుంది.

لَيْسَ لَهُمْ طَعَامٌ إِلَّا مِنْ ضَرِيعٍ ﴿٦﴾

**6**. వారికి చేదు ముళ్ళగడ్డ (జరీ') తప్ప మరొక ఆహారం ఉండదు.

لَا يُسْمِنُ وَلَا يُغْنِي مِنْ جُوعٍ ﴿٧﴾

**7**. అది వారికి బలమూ నియ్యదు మరియు ఆకలీ తీర్చదు!

وُجُوهٌ يَوْمَئِذٍ نَّاعِمَةٌ ﴿٨﴾

**8**. ఆరోజున, మరికొన్ని ముఖాలు కళకళలాడుతూ ఉంటాయి;

لِسَعْيِهَا رَاضِيَةٌ ﴿٩﴾

**9**. తాము చేసుకున్న సత్కార్యాలకు

---

**1**. నాసిబతున్: శ్రమకు అలసిపోవటం.

(ఫలితానికి) వారు సంతోషపడుతూ ఉంటారు.

فِيْ جَنَّةٍ عَالِيَةٍ ⑩

**10.** అత్యున్నతమైన స్వర్గవనంలో.

لَا تَسْمَعُ فِيْهَا لَاغِيَةً ⑪

**11.** అందులో వారు ఎలాంటి వృథామాటలు వినరు.

فِيْهَا عَيْنٌ جَارِيَةٌ ⑫

**12.** అందులో ప్రవహించే సెలయేళ్ళు ఉంటాయి;

فِيْهَا سُرُرٌ مَّرْفُوْعَةٌ ⑬

**13.** అందులో ఎత్తైన ఆసనాలు ఉంటాయి;[1]

وَّاَكْوَابٌ مَّوْضُوْعَةٌ ⑭

**14.** మరియు పేర్చబడిన (మధు) పాత్రలు;

وَّنَمَارِقُ مَصْفُوْفَةٌ ⑮

**15.** మరియు వరుసలుగా వేయబడిన, దిండ్లు;

وَّزَرَابِيُّ مَبْثُوْثَةٌ ⑯

**16.** మరియు పరచబడిన నాణ్యమైన తివాచీలు.

اَفَلَا يَنْظُرُوْنَ اِلَى الْاِبِلِ كَيْفَ خُلِقَتْ ⑰

**17.** ఏమిటీ? వారు ఒంటెల వైపు చూడరా? అవి ఎలా సృష్టించబడ్డాయో?

وَاِلَى السَّمَآءِ كَيْفَ رُفِعَتْ ⑱

**18.** మరియు ఆకాశంవైపుకు (చూడరా)? అది ఎలా పైకి ఎత్తబడి ఉందో?

وَاِلَى الْجِبَالِ كَيْفَ نُصِبَتْ ⑲

**19.** మరియు కొండలవైపుకు చూడరా? అవి ఎలా గట్టిగా నాటబడి ఉన్నాయో?

وَاِلَى الْاَرْضِ كَيْفَ سُطِحَتْ ⑳

**20.** మరియు భూమివైపుకు (చూడరా)? అది ఎలా విశాలంగా పరచబడిఉందో?

فَذَكِّرْ اِنَّمَآ اَنْتَ مُذَكِّرٌ ㉑

**21.** కావున (ఓ ము'హమ్మద్!) నీవు హితోపదేశం చేస్తూవుండు, వాస్తవానికి నీవు కేవలం హితోపదేశం చేసేవాడవు మాత్రమే!

لَسْتَ عَلَيْهِمْ بِمُصَيْطِرٍ ㉒

**22.** నీవు వారిని (విశ్వసించమని) బలవంతం చేసేవాడవు కావు.

اِلَّا مَنْ تَوَلّٰى وَكَفَرَ ㉓

**23.** ఇక, ఎవడైతే, వెనుదిరుగు తాడో మరియు సత్యాన్ని తిరస్కరిస్తాడో!

1. చూడండి, 15:47.

فَيُعَذِّبُهُ اللّٰهُ الْعَذَابَ الْاَكْبَرَؕ ۝٢٤

**24**. అప్పుడు అతనికి అల్లాహ్ ఘోరశిక్ష విధిస్తాడు.

اِنَّ اِلَيْنَآ اِيَابَهُمْۙ ۝٢٥

**25**. నిశ్చయంగా, మా వైపునకే వారి మరలింపు ఉంది,

ثُمَّ اِنَّ عَلَيْنَا حِسَابَهُمْ ۝٢٦

**26**. ఆ తర్వాత నిశ్చయంగా, వారి లెక్కతీసుకునేదీ మేమే!

## 89. సూరహ్ అల్-ఫ'జ్ర్

سُوْرَةُ الْفَجْرِ

అల్-ఫ'జ్ర్: The Dawn, The Day Break, ప్రాతఃకాలం, వేకువజాము. అవతరణా క్రమంలో ఇది 10వది. మక్కాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో **30** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالْفَجْرِۙ ۝١

**1**. ప్రాతఃకాలం సాక్షిగా![1]

وَلَيَالٍ عَشْرٍۙ ۝٢

**2**. పది రాత్రుల సాక్షిగా![2]

وَّالشَّفْعِ وَالْوَتْرِۙ ۝٣

**3**. సరి బేసీల సాక్షిగా!

وَالَّيْلِ اِذَا يَسْرِۚ ۝٤

**4**. గడచిపోయే రాత్రి సాక్షిగా!

هَلْ فِيْ ذٰلِكَ قَسَمٌ لِّذِيْ حِجْرٍؕ ۝٥

**5**. వీటిలో బుద్ధిగల వాని కొరకు ఏ ప్రమాణమూ లేదా ఏమిటి?[3]

اَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِعَادٍۙ ۝٦

**6**. నీ ప్రభువు 'ఆద్ (జాతి) వారిపట్ల ఎలా వ్యవహరించాడో నీకు తెలియదా?[4]

---

**1**. అంటే ప్రతి ఉదయం. ఒక ప్రత్యేక ఉదయం కాదు.

**2**. అంటే జు'ల్-'హజ్జ్ యొక్క మొదటి పదిరాత్రులని చాలా మంది వ్యాఖ్యాతల అభిప్రాయం. వీటి ఘనత 'హాదీసు'లలో ఉంది. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: ''జు'ల్-'హజ్జ్ మొదటి పది రోజులలో చేసే సత్కార్యాలు అల్లాహ్(సు.తా.)కు ఎంతో ఇష్టమైనవి - జిహాద్ కంటే కూడా - మానవుడు అమరగతి నొందిన జిహాద్ తప్ప! ('స'హీ'హ్ బు'ఖారీ).

**3**. అంటే వీటన్నిటి ప్రమాణం చేయటం, అల్లాహ్ (సు.తా.)ను విశ్వసించటానికి చాలదా! 'హిజ్‌రున్: ఆపటం, కాదనటం, బుద్ధికూడా మానవుడిని చెడు కర్మలనుండి ఆపుతుంది.

**4**. వారి ప్రవక్త హూద్ ('అ.స.). చూడండి, 69:7-10 మరియు 7:65-72.